Vaartha

వార్త

27-04-2011

Page # 1 & 8

# క్రికెటర్ అశ్విన్‌కు ఘన సత్కారం




ఎస్ఎస్ఎన్ కళాశాలలో మంగళవారం ఉదయం యువ క్రికెట్ క్రీడాకారుడు అశ్విన్‌ను సత్కరిస్తున్న ఆ కళాశాల నిర్వాహకులు.

# క్రికెటర్ అశ్విన్‌కు ఘన సత్కారం

చెన్నై, ఏప్రిల్ **26** ప్రభాతవార్త బ్యూరో

ఐసిసి వరల్డ్‌కప్ క్రికెట్ పోటీలలో పాల్గొన్న యువ క్రీడాకారుడు అశ్విన్‌ను చెన్నై సమీపంలోని ఎస్ఎస్ఎన్ ఇంజనీరింగ్ కాలేజీలో మంగళవారం ఉదయం ఘనంగా సత్కరించారు. అశ్విన్ ఈ కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థి కావడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎన్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. 2011 వరల్డ్ కప్ క్రికెట్ పోటీలో భారత జటుట విజయానికి అశ్విన్ కీలకపాత్ర వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్‌సిఎల్ సంస్థ అధ్యక్షుడు, ఎస్ఎస్ఎన్ విద్యా సంస్థల అధ్యక్షుడు డాక్టర్ శివనాడార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వేదికపై ఉన్న అశ్విన్‌ను అభినందనలతో ముంచెత్తారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థి అశ్విన్ జాతీయ స్థాయిలో క్రికెట్ క్రీడలో ఉన్నతస్థితికి చేరుకోవడం తనకెంతో ఆనందాన్ని కలిగిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్విన్ కళాశాల నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఎస్ఎస్ఎన్ గ్రూపు చేర్మన్ ఆర్. శ్రీనివాసన్, ట్రస్టీ రోషిణి మల్హోత్రా, మాజీ ఎన్నికల కమిషనర్ టిఎస్ కృష్ణమూర్తి, చెన్నై ఎస్ఎస్ఎన్ విద్యా సంస్థల గ్రూపు చేర్మన్ కళా విజయకుమార్, కళాశాల నిర్వాహక సభ్యుడు బి. శివప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్ శాలివాహనన్, క్రీడా విభాగం డైరెక్టర్ బాలాజీ, కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం డైరెక్టర్ బి శీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.